# 8

# తిరస్కరింపబడినను ఆనందిస్తున్నాము

## (మత్తయి 5:10-12)

నేను ఒక సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, మీలో ఎవరికి సంతోషం కావాలి అని అడిగితే ప్రతి ఒక్కరూ చేతులెత్తుతారు. అయితే, "మీలో ఎంతమందికి హింసనొందడం ఇష్టం?" అని అడిగితే. బహుశ ఎవరూ చేతులెత్తరేమో! అలా గాక మత్తయి 5:10లో ప్రభువు హింసను సంతోషముతో జత చేస్తున్నారు: "నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు, పరలోక రాజ్యము వారిది." ఫిలిప్స్ తర్జుమా దీన్నే ఇలా చెప్తుంది. "హింసను అనుభవించేవారు సంతోషంగా ఉంటారు ..." ఎనిమిదవ ధన్యతలో ప్రాకృతిక గుణమునకు మరియు దేవుని హస్తాలలోనున్న ఒక వ్యక్తి ప్రతిస్పందనకు మధ్యగల వ్యత్యాసం ఇయ్యబడింది. దీని గురించి Hugo McCord ఇలా వ్రాస్తున్నాడు,

> స్వీయ రక్షణ ప్రాకృతిక మొదటి ధర్మం. ఎనిమిదవ ధన్యత ఒక వ్యక్తిని ఆధీనములోకి తీసుకున్నప్పుడు అతడు శారీరక ధర్మమునకు విరుద్ధముగా నడుచుకుంటాడు. స్వీయ రక్షణను క్రైస్తవ్యం వ్యతిరేకిస్తుంది. ఒక వ్యక్తి క్రీస్తుతో సహవసిస్తున్నప్పుడు "నా జీవితం ద్వారానైనా, నా మరణం ద్వారానైనా క్రీస్తే ఘనపరచబడాలి" అని చెప్పగలడు (ఫిలిప్పీయులకు 1:20). అతడు కొరడా దెబ్బలను హింసగా గాక క్రీస్తునందు ఆనందముగా భావిస్తున్నాడు "క్రీస్తునందు విశ్వాసముంచుట మాత్రమే గాక ఆయన పక్షమున శ్రమపడుటయు ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను" (ఫిలిప్పీయులకు 1:30).[1]

ఒక వృత్తం వలె ఈ చివరి ధన్యతలో మనం తిరిగి మొదటి ధన్యతకే వస్తాము: "పరలోక రాజ్యము వారిది." 5:3లో తమ ఆత్మీయ దీనత్వమును గుర్తించినవారికే ఈ ఆశీర్వాదం ఇయ్యబడింది. ఆత్మయందలి దీనత్వం కలిగియుండడం ద్వారా మనకు ఉండే లక్షణాలు, గుణాలను గురించి మనం చూశాము. ఆఖరకు 5:10లో ఆత్మ విషయమైన భిక్షగాళ్ళమై మనం హింసింపబడుతున్నా సుగుణవంతులైయుండాలన్న సుగుణమును నేర్చుకోబోతున్నాము.

మత్తయి 5:3-12 వాక్య భాగాన్ని గమనిస్తే ఎనిమిదవ ధన్యతలో ఒక ప్రత్యేకతను మనం చూస్తాం. ఇతర ధన్యతల వలె కూడ ఒక్క వాక్యంలోనే చెప్పబడింది. అలాగే వాక్యంతో ద్వితీయ పురుషార్థము ఉపయోగించబడింది.[2] కానీ ఇతర ధన్యతలకు విభిన్నముగా, దీనికి మరో రెండు అధనపు వాక్య భాగములు చేర్చబడ్డాయి. ఆ రెండు వాక్యములు ద్వితీయ పురుష రూపములో ఇయ్యబడ్డాయి.[3] ప్రభువు ఈ ధన్యతను సరాసరిగా తన శిష్యులకు అన్వయిస్తున్నారు. ఇతర ధన్యతలను ఒక్క వాక్యంలో ముగించి ఈ ధన్యతను మాత్రం ప్రభువు ఎందుకు విస్తరించి చెప్పారు? బహుశ తన అనుచరులు ఇంతకు ముందటి ధన్యతలలో చెప్పబడిన సుగుణములన్నిటిని వారు అనుసరిస్తే వారు ఈ లోకమునుండి ఏమి పొందుతారు అన్న విషయంలో వారిని హెచ్చరించియుండవచ్చు. ఆయన ఎందుకు దీనిని విస్తరించియున్నారు అంటే, బహుశ ఆయన అనుచరులు హింసనొందుటలోనున్న ధన్యత

ఎంత గొప్పదో గుర్తించాలని ఆయన భావించారు.

ఈ ధన్యత ఒక్క వాక్యంలో గాక, మూడు వాక్యములలో విస్తరించి చెప్పబడింది గనుక, ఈ ధన్యతలో మిగిలిన ధన్యతల ధ్యాన ఆలోచనలు (అవసరత మరియు వాగ్దానం) వలె గాక ఎన్నో ధ్యానాంశాలు ఇవ్వబడ్డాయి గనుక మిగిలిన పాఠములవలె పాఠ్య వివరణ ఉండదు.

## హింస అనివార్యమైనది

మన వాక్య భాగంలో ప్రభువు రెండు సందేశాలను ఇవ్వదలిచారు. మొదటిది, హింస అనివార్యము. తన శిష్యులకు హింస అనేది అనుకోకుండా వచ్చిపడేది కాదన్న విషయాన్ని స్పష్టం చేయాలనుకున్నారాయన. అందుకోసం తన శిష్యులు సిద్ధపడియుండాలని ఆయన కోరుకున్నాడు. తన మరణానికి ముందు, అపొస్తలులతో, "దాసుడు తన యజమానికంటె గొప్పవాడు కాదని నేను మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసుకొనుడి. లోకులు నన్ను హింసించిన యెడల, మిమ్మును కూడ హింసింతురు" (యోహాను 15:20) అని అన్నారు.

యేసు ప్రభువు హింస గురించి చెబుతూ, తన శిష్యులకు హింసా భయాన్ని[4] నూరిపోయాలనుకోవడం లేదు. తనకు అందరూ వ్యతిరేకమని, అందరూ తనను అవమానిస్తున్నారని, కీడుతలపెడుతున్నారని భావించే వ్యక్తికంటే దుఃఖగ్రస్తుడు మరొకడు ఉండడు. నమ్మకస్తుడైన దేవుని కుమారుడు హింసను తప్పించుకొనలేడు అన్న సత్యాన్ని ప్రభువు చెప్తున్నారు. రాబోయే విపత్తుల గురించి తెలుసుకోవాలని ప్రభువు తన శిష్యుల విషయంలో ఆలోచించడం లేదు గాని, వారు ఏమి ఆశించాలన్న విషయాన్ని ప్రభువు తెలియజేయాలనుకుంటున్నారు.

అలా అని హింసనొందిన వ్యక్తినే దేవుడు అంగీకరిస్తాడని ప్రభువు తెలియచేయడం లేదు. హింస అనేది శిష్యత్వపు *ఆనవాలు* కాదుగాని శిష్యత్వపు *ప్రతిఫలం.* "మాతృత్వం కొరకు శ్రమపడిన తల్లులందరూ ధన్యులు" అని నేను చెబితే, దాని అర్థం శ్రమపడిన వారందరూ తల్లులని కాదు. శ్రమపడడం అనేది మాతృత్వపు *ఆనవాలు* కాదుగాని, తల్లియైనందువలన ప్రతిఫలము (పిల్లలను కనడం కూడా ఇందులోని భాగమే). దీన్ని ఎందుకని ఇక్కడ నేను ప్రస్తావించానంటే, కొంతమంది మతశాఖల నాయకులు. తాము శ్రమపొందుట, దేవునిచేత అభిషేకించబడ్డామనుటకు సూచన అని వారు వాదిస్తున్నారు. "చెడ్డతనము, గర్వము, భ్రష్టత్వము వలన హింసింపబడువారు ధన్యలు" అని ప్రభువు చెప్పలేదు.

అయితే ప్రభువు చెప్పింది ఇది – *"నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు."* ఈ అధ్యయనంలోనే మొదటి పాఠములో "నీతి" గురించి మనం ఏం చెప్పుకున్నామో ఆలోచించండి. ఇది దేవుని నీతి గుణమును సూచిస్తుంది. అలాగే, దేవునివలన ఆపాదించబడిన నీతిని ఇది సూచిస్తుంది. అలాగే, నీతియుక్తమైన జీవితమును ఇది సూచిస్తుంది. కాబట్టి మనం దీన్ని యిలా చెప్పవచ్చు. దేవుని కుమారులముగా తండ్రి చెప్పిన విధముగా నడచుకొనుట ద్వారా హింసనొందుటను గురించి ప్రభువు చెప్తున్నారు. ప్రభువు దీనినే 11వ వచనంలో మరింత సరళముగా మలుస్తున్నారు. "*నా నిమిత్తము* జనులు మిమ్మును ... హింసించినప్పుడు మీరు ధన్యులు" (మత్తయి 5:11; నొక్కి చెప్పింది నాది). లూకా సూవార్తలోని దీని సమాంతర వాక్య భాగములో "*మనుష్య కుమారుని నిమిత్తము* మనుష్యులు మిమ్మును ద్వేషించినప్పుడు ... మీరు ధన్యులు" (6:22; నొక్కి చెప్పింది నాది) అని ఆయన చేరుస్తున్నారు. ఆయన్ను

అనుసరించుటకు, ఆయన్ను అనుకరించుటకు చేసే ప్రయత్న ప్రతిఫలముగా మనకీ హింస లభిస్తుందని ప్రభువు సూచిస్తున్నారు. "నన్ను హింసించినయెడల, వారు మిమ్మును కూడా హింసింతురు" అని ప్రభువు అన్నారు. "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను" (1 పేతురు 4:16) అని పేతురు వ్రాస్తున్నాడు.

దేవునికి నమ్మకస్థులమైయుంటే మనకు హింస కలుగుతుందని ప్రభువు ఒక్కరే చెప్పలేదు. "క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించినవారందరు హింసపొందుదురు" (2 తిమోతి 3:12; చూడు అపొస్తలుల కార్యములు 14:22) అని పౌలు తిమోతితో అంటున్నాడు. మీరు ఏదైనా ఒక వస్తువును పైకి గాలిలోకి విసిరితే అది ఎంత ఖచ్చితంగా క్రిందకు దిగుతందో క్రీస్తుయేసునందు సద్భక్తిలో జీవించేవారందరూ అంతే ఖచ్చితంగా హింసను అనుభవిస్తారు. పౌలు మరియు ప్రభువు మాటల ప్రకారం, శారీరకంగా లేదా మానసికంగానైనా మనం హింసను అనుభవించకపోయినట్టయితే, "అసలు మనం క్రీస్తుయేసునందు సద్భక్తితో జీవిస్తున్నామా"? అని మనల్ని మనం పరీక్షించుకోవాలి.

భక్తిగా జీవించుదామనుకున్న వారందరికి హింస ఎందుకు అనివార్యము? తప్పుకు ఒప్పుకు అలాగే మంచికి, చెడుకు మధ్య ఎప్పుడూ పోరాటం ఉంటూనే ఉంటుంది. "వెలుగు లోకములోనికి వచ్చెను గాని, తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. దుష్కార్యము చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగు నొద్దకు రాడు" (యోహాను 3:19, 20) అని ప్రభువు అన్నారు. దుష్క్రియలకు మరియు సత్క్రియలకు మధ్య ఎల్లప్పుడు పోరు ఉంటూనే ఉంటుంది. కాబట్టి (చూడు ఎఫెసీయులకు 6:10-17), నీతి నిమిత్తం నమ్మకస్తులై యున్నవారికి హింస కలుగుతుంది. సాతానుడికి లొంగడానికి నిరాకరించినవారికి వాడి చేతుల్లో కొంతవరకు నలుగవలసియుంటుంది.

**హింస: ఏమిటి?**

తన శిష్యులు హింసను ఎదుర్కొనేలా వారిని సన్నద్ధంచేస్తూ, అది ఏ రూపంలో వస్తుందో ప్రభువు చెప్తున్నారు. "నా నిమిత్తము జనులు మిమ్మును *నిందించి, హింసించి, మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్లా* పలుకునప్పుడు మీరు ధన్యులు" (మత్తయి 5:11). లూకా సువార్తలోని దీని సమాంతర ప్రసంగం, మైదాన ప్రసంగంలో, "మనుష్య కుమారుని నిమిత్తము మనుష్యులు మిమ్మును ద్వేషించి, *వెలివేసి, నిందించి మీ పేరు చెడ్డదని* కొట్టివేయునప్పుడు మీరు ధన్యులు" (లూకా 6:22ఎ; నొక్కి చెప్పింది నాది) అని ఆయన చెప్తున్నారు. ఈ రెండు వాక్య భాగములలో ప్రభువు కనీసం ఐదు రకాల హింసలను చెప్తున్నారు.

(1) *ద్వేషము.* "మనుష్యులు మనలను ద్వేషించే" ఒక సమయం ఉందని ప్రభువు లూకా 6లో చెప్తున్నారు. ప్రజలు మనలను ఎందుకు ద్వేషిస్తారు? ఎందుకంటే మీ జీవితంలో చోటు చేసుకున్న మార్పులను వారు గ్రహించలేరు. చాలా కాలం క్రితం నా దగ్గర బాప్తిస్మం తీసుకున్న ఒక యవ్వనస్థుడు నాకు గుర్తుకు వస్తున్నాడు. తన కాలేజిలో అతడు పేరున్న ఫుట్ బాల్ క్రీడాకారుడు. అతడు బాప్తిస్మం పొంది. నీళ్ళనుండి బయటకు రాగానే, ఆ విషయాన్ని తన స్నేహితులతో పంచుకొనుటకు ఎంతో ఉత్సాహాన్ని కనపరిచాడు. కాని ఆ ఉత్సాహం

ఎంతో సేపు లేదు. తిరిగి విచారముతో అతడు నా యొద్దకు వచ్చాడు. తన మారుమనస్సు గురించి తన "స్నేహితులు," సంతోషపడక, అతడి నిర్ణయాన్ని వ్యతరేకించారు. అతడికి నేను 1 పేతురు 4:4ను చూపించాను. "అపరిమితమైన ఆ దుర్వ్యాపారమునందు తమతో కూడ మీరు పరుగెత్తకపోయినందుకు వారు ఆశ్చర్యపడుచు మిమ్మును దూషించుచున్నారు."

ప్రజలు మిమ్మును ద్వేషించుటకు గల మరో కారణం ఏమిటంటే, మీ జీవితము, వారి చర్యలను ఖండిస్తూ, గద్దిస్తూ ఉంటుంది. పశ్చాత్తాపము పొందినవారు, మారుమనస్సు పొందిన వారి చర్యలను చూచి వారిమీద నేరస్థాపనము చేయునట్లుగానే (చూడు మత్తయి 12:41), భక్తిగలిగినవారు తమ జీవితముల ద్వారా భక్తిహీనులను విమర్శిస్తారు. తమకంటే ఉన్నత విలువలను పాటిస్తున్న వారిపై ఈ లోకస్థులకు కోపం ఉంటుంది.

(2) *వెలివేయడం.* "మనుష్యులు మిమ్మును ... వెలివేసి ..." అని ప్రభువు లూకా 6లో మాట్లాడుతున్నారు. "వారి సాంగత్యమునుండి మిమ్మును వేరుచేసినప్పుడు" అని KJV చెప్తుంది. అనేకమంది క్రైస్తవులు సమాజంనుండి వెలివేయబడ్డారు. అన్య సంబంధ పండుగలు, ఉత్సవాలతో వారు పాల్గొనలేరు. అనేకమంది తమ ఉద్యోగాలను కోల్పోయారు. దేవున్ని నమ్ముకున్న కొంతమంది కుటుంబంనుండే వెలివేయబడ్డారు. మత్తయి 10లో ప్రభువు హృదయ విదారక మాటలను చెప్తున్నారు:

> నేను భూమి మీదికి సమాధానమును పంపవచ్చితినని తలంచకుడి; ఖడ్గమునేగాని సమాధానమును పంపుటకు నేను రాలేదు. ఒక మనుష్యునికిని వాని తండ్రికిని, కుమార్తెకును ఆమె తల్లికిని, కోడలికిని ఆమె అత్తకును విరోధము పెట్టవచ్చితిని. ఒక మనుష్యుని ఇంటివారే అతనికి శత్రువులగుదురు (34-36 వచనాలు).

క్రీస్తు ఈ లోకమునకు రావడానికి ఒక కారణం. "భూమి మీద సమాధానమును తేవడం."[5] కానీ సువార్త ప్రతి ఇంటికీ సమాధానమును తీసుకురాదని ఆయనకు తెలుసు. కొన్ని ఇళ్ళలో ఇది ఖడ్గమును తీసుకువస్తుంది. కొంతమంది దీనిని అంగీకరిస్తుండగా మరికొంతమంది దీన్ని వ్యతిరేకిస్తారు. నాకంటే కూడా ఈ పాఠములను చదువుతున్న మీలో అనేకమందికి ఈ మాటలు బాగా అర్థమవుతాయి. కొంతమంది క్రీస్తును అంగీకరించుటకు నిశ్చయించుకున్నారు కాబట్టి వారు తన కుటుంబాలనుండి త్రోసివేయబడ్డారు.

అమెరికాలో కూడ మత స్వేచ్ఛ ఉన్న కొన్ని ప్రాంతాలలో వెలివేయడం జరుగుతుంది. బహుశ ఈ సమస్య ఎక్కువగా క్రైస్తవ యవ్వనస్తులకీ ఉంటుందనుకుంటున్నాను. వారి స్నేహితులు తమను చేర్చుకుంటారనుకుంటారు గాని వారు గుంపులో ఒకరుగా ఉండడానికి ఇష్టపడరు కాబట్టి వారు చేర్చబడరు (చూడు నిర్గమకాండము 23:2ఎ).

(3) *నిందించబడడం.* మత్తయి మరియు లూకా సువార్తలు రెంటింటిలోనూ నిందింపబడడమును గురించిన ప్రస్తావన ఉంది. యేసు ప్రభువే నిందించబడ్డారు. ఆయన శత్రువులు ఆయన్ను తిండిబోతు, మద్యపాని అనియు (మత్తయి 11:19), దయ్యము పట్టినవాడనియు (యోహాను 10:20; చూడు 8:48) అన్నారు. యేసు ప్రభువే నిందించబడినప్పుడు, మనం నిందింపబడడం విశేషం కాదు. నిందింపబడినప్పుడు మనం బాధపడతాము. నాలుక కంటే పదునైన కత్తి ఏదియు లేదు. మేము చిన్నతనంలో ఈ మాటలను నేర్చుకున్నాము. "కర్రలు, రాళ్ళు నా ఎముకలను విరగ్గొడతాయి గాని, మాటలు

నన్నేమీ చేయలేవు." కానీ, పెద్దవారమయ్యే కొద్ది కర్రలు, రాళ్ళకంటే మాటలే ఎక్కువగా హాని చేస్తాయని నేర్చుకున్నాము. కర్రలు, రాళ్ళు మన ఎముకలను విరగ్గొడతాయని, చర్మాన్ని చీల్చివేస్తాయి. కాని మాటలు హృదయాన్ని పిండివేస్తాయి, ఆత్మను కృంగదీస్తాయి.

(4) *అబద్ధాలు, దుష్ప్రచారము.* ఇది కూడ నిందించడం వంటిదే. "మీమీద అబద్ధముగా చెడ్డ మాటలెల్లా పలుకడం" అని మత్తయిలో ఇయ్యబడగా, "మీ పేరు చెడ్డదని కొట్టివేయడం" అని లూకాలో ఇయ్యబడింది. ఒక వ్యక్తి మంచి పని చేస్తున్నప్పుడు ఇతరులు దానిపై దుష్ప్రచారం చేయడం సహజమే. పోతీఫరు భార్యతో శయనించుటకు యోసేపు నిరాకరించినప్పుడు ఆమె, తనను బలవంతం చేయడానికి అతడు యత్నించాడని అభాండాలు వేసింది (చూడు ఆదికాండము 39:6బి-18). "మీకు పెట్టబడిన శ్రేష్ఠమైన నామమును[6] దూషించువారు వీరే గదా?" (యాకోబు 2:7) అని యాకోబు క్రైస్తవులను ప్రశ్నిస్తున్నాడు. వాక్యపు సంగతులను వాక్యపు విధానములో మీరు చేస్తున్నప్పుడు. "సంకుచిత (చిన్న) బుద్ధి" అని, "ఆతి నిజాయితో" అని. "మొండివాడు"[7] అని మనం పిలువబడతాము. ఈ మాటలన్నీ బాధ కలిగిస్తాయి కానీ, "మనుష్యులందరూ మిమ్మును కొనియాడునప్పుడు మీకు శ్రమ; వారి పితరులు అబద్ధ ప్రవక్తలకు అదే విధముగా చేసిరి" (లూకా 6:26) అన్న ప్రభుని మాటలను మర్చిపోకండి.

ఇక్కడ సమతుల్యత యొక్క అవసరతను గుర్తించండి. సమాజంలో మంచి పేరును సంపాదించాలన్న సంఘు కోరికలో తప్పేమీ లేదు. ప్రభువు కూడా "మనుష్యుల దయను కోరుకున్నారు (లూకా 2:52). అయితే ఇటువంటి కోరికతో సత్యమును వదిలిపెట్టాలను కోవడం మాత్రం తప్పు." మనుష్యులందరూ "మిమ్మును కొనియాడునప్పుడు మీకు శ్రమ" అన్న ప్రభుని మాటలను మర్చిపోకండి.

(5) *హింసించడం.* మత్తయి యొక్క కథనంలో "హింస" అనే పదం దాదాపు మూడుసార్లు వాడబడింది (10-12 వచనాలు). ఈ పదం (*dioko*) అనే పదంనుండి వచ్చింది. దీనికి "వెన్నాడడం"[8] అనే అర్థం ఉంది. మత్తయి 5:10లోని పదం "వేధించి, వెంటాడి, చెడగొట్టడం (నాశనం చేయడం) అన్న అర్థమును ఇస్తుంది. మృగములను వేటగాళ్ళు వేటాడడం అన్న అర్థములో ఇది వాడబడుతుంది"[9] అని ఒక రచయిత చెప్పాడు. ఆది క్రైస్తవులు కూడ ఇలాగే వేధించబడి, తమ ఆస్తులు లాక్కొనబడి, చెరపట్టబడి, శారీరకంగా హింసించబడి ఎంతో మంది చంపబడి "వేటగాళ్ళు జంతువులను వేటాడినట్లు" వేటాడబడ్డారు.

**హింస: ఎవరు?**

ఇటువంటి హింసలు ఎదురయినప్పుడు తామే మొదటిగా వీటిని అనుభవిస్తున్న వారముకాదని తన శిష్యులు ఎరిగియుండాలని ప్రభువు కోరుకున్నారు. వారు హింసింపబడినప్పుడు వారితోకూడ "పూర్వమందు ప్రవక్తలు కూడ హింసింపబడిరి" (మత్తయి 5:12). ఇంతకు ముందు చెప్పబడిన హింసలోని రకములను గమనించండి.

(1) *ద్వేషము.* ప్రవక్తలు గొప్ప పేరున్నవారు కారు. మీకాయా ప్రవక్త గురించి ఇశ్రాయేలు రాజు ఆహాబు యిలా అన్నాడు, "అతడు నన్ను గూర్చి మేలు ప్రవచింపక నిత్యము కీడునే ప్రవచించుచున్నాడు గనుక నేను వానియందు పగ కలిగియున్నాను" (2 దినవృత్తాంతములు 18:7).

(2) *వెలివేయడం.* వారికున్న గుర్తింపు లేమి. గద్దింపు మాటలవలన వారు ఒక్కసారి ఒంటరిగా జీవించవలసివచ్చేది (చూడు 1 రోజులు 17:1–7).

(3) *నిందలు.* "ఇశ్రాయేలును శ్రమపెట్టువాడవు" అని రాజైన ఆహాబు ఏలీయాను ఉద్దేశించి అన్నాడు (1 రాజులు 18:17). దేవుని వాక్యాన్ని అనుసరించుట విషయంలో మీరు వెనుకడుగు వేయని వారయితే మీరు కూడ శ్రమపెట్టువారని పిలువబడతారు. ఇందుకు ఏలియా ప్రతిస్పందనను చూడండి "నేను కాను, యెహోవా ఆజ్ఞలను గైకొనక, బయలు దేవతననుసరించు నీవు, నీ తండ్రి ఇంటివారును ఇశ్రాయేలువారిని శ్రపెట్టువారైయున్నారు" (18 వచనం).

(4) *అబద్ధాలు, దుష్ప్రచారం.* దానియేలు దేవునికి ప్రార్థించుటయందు ఎడతెగకయున్నప్పుడు ఇతర అధికారులు అతడిని బబులోను రాజునకు అవిధేయుడుగా చిత్రీకరించారు (చూడు దానియేలు 6:1–15).

(5) *శారీరక హింస.* యిర్మీయా కొట్టబడ్డాడు (యిర్మీయ 20:2). హనానీ చెరలోవేయబడ్డాడు (2 దినవృత్తాంతములు 16:7, 10). జకర్యా మీద రాళ్ళు వేసారు (2 దినవృత్తాంతములు 24:21). యెషయాను డాల్లగానున్న దుంగలో కుక్కి దాన్ని రంపముతో కోశారని యూదుల చరిత్ర చెప్తుంది (చూడు హెబ్రీయులకు 11:37).

పాత నిబంధన ప్రవక్తలను ప్రభువు ఉదాహరణగా పేర్కొంటున్నప్పుడు హింసను అనుభవించడం అంటే దేవుని దయ లేకపోవడం కాదని, దేవుడు ప్రేమించిన వారు శ్రమనొందారని, ఇంకను పొందుచున్నారని తన శిష్యులకు ఆయన వివరిస్తున్నారు. ఒక వ్యక్తి హింసనొందడం వలన మరింత నమ్మకస్తుడైయుంటాడు. "క్రీస్తుకూడ మీ కొరకు బాధపడి మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను" (1 పేతురు 2:21) యేసు శ్రమనొందాడు. అపొస్తలులు కూడ శ్రమను పొందారు. తాను త్రాగుచున్న శ్రమ అనే గిన్నెలోనికి యాకోబు, యోహానులు కూడ త్రాగుతారని. తాను పొందుచున్న శ్రమ అనే బాప్తిస్మం వారు కూడ పొందుతారని యేసు యాకోబు, యోహానులతో అన్నారు (మార్కు 10:39). హత సాక్షియైన అపొస్తలులలో యాకోబు మొదటివాడు, క్రీ.శ. 44లో హేరోదు చేత కత్తివాత్త చేత అతడు చంపబడ్డాడు (చూడు అపొస్తలుల కార్యమును 12:1, 2). యోహాను పత్మాసు ద్వీపమునకు చెరగా వేయబడ్డాడు (చూడు ప్రకటన 1:9).[10] ఇతర అపొస్తలులు ఏవిధంగా హతసాక్షులు కాబడ్డారో మనకు ఖచ్చితంగా తెలియదు గాని కొన్ని ఆధారం ప్రకారం వారు మరణం పొందిన తీరు ఇది:[11]

- పేతురు – తలక్రిందులుగా సిలువ వేయబడ్డాడు
- ఆంద్రెయ – ఎఫెస్సా అనే ప్రాంతంలో సిలువ మరణం పొందాడు
- ఫిలిప్పు – కొట్టబడి, చెరలో వేయబడి, హెయిరోపోలిస్ వద్ద హతసాక్షిగా మరణించాడు
- బర్తలోమయి – తీవ్రంగా కొట్టబడి, సిలువవేయబడ్డాడు
- తోమా – ఈటె చేత కొట్టబడి చంపబడ్డాడు
- మత్తయి – ఐథియోపియాలో కత్తిచేత నరకబడ్డాడు
- అల్ఫయి కుమారుడగు యాకోబు – ఐగుప్తులో హతసాక్షి అయ్యాడు

- తద్దయి – సిలువ వేయబడ్డాడు
- జోలోతే అనబడిన సీమోను – సిలువ వేయబడ్డాడు
- మత్తీయ – రాళ్ళతో కొట్టబడి ఉరితీయబడ్డాడు
- పౌలు – రోములో తలచేదనం చేయబడింది[12]

ఆది క్రైస్తవులు క్రీస్తు నిమిత్తం శ్రమలలో కూడ పాలివారయ్యారు. రోమా చక్రవర్తి నీరో క్రైస్తవులను చంపి జంతు చర్మముతో కుట్టించి వారిని ఆకలిగానున్న అడవి కుక్కలకు ఆహారముగా వేసేవాడు. అతడు వారిని కర్రలకు కట్టించి, వారి మీద మైనం పోసి, వారిని కాల్చేవాడు. మేము రోమా నగరమును సందర్శించడానికి వెళ్ళినప్పుడు. నేను ఒక కొండను చూశాను. ఆ కొండపై నీరో చక్రవర్తి క్రైస్తవులను కాలుస్తూ ఆ వెలుగులో పండుగలను చేసుకునేవాడట. "క్రైస్తవుడు ఒకసారి న్యాయస్థానం ఎదుటికి తేబడినప్పుడు అతడు తన మతమును పరిత్యజించినా, లేకున్నా అతడికి శిక్షనుండి మినహాయింపు ఉండకూడదు" అని డొమిషియన్ చక్రవర్తి ఆజ్ఞను విధించాడు.[13] ఆది క్రైస్తవులకు ఎన్నో రకాల హింసలు, శ్రమలు ఉండేవి. ఎన్ని అంటే ఇక్కడ పొందుపరచలేనన్ని! ఒక్క మాటలో చెప్పాలంటే వారు తమ విశ్వాసాన్ని వదులుకోనందుకు ప్రతిగా భరించలేనంత శ్రమను, భయంకర హింసను పొందారు.[14]

హింస ఈనాడు కూడా ఉంది. కొన్ని దేశాల్లో క్రైస్తవ్యాన్ని స్వీకరించేలా ఒకరిని ప్రోత్సహించడం చట్ట విరుద్ధం. మత స్వేచ్ఛ అమలులోనున్న కొన్ని దేశాల్లో కూడ ద్వేషం, నిందలు, విమర్శలు, దుష్ప్రచారం వంటి పలురకాల హింసాకాండ జరుగుతుంది.[15] ఇది శరీరిక హింస కంటే ఎంతో చెడ్డది. అటువంటప్పుడు దేవున్ని వదులుకుంటారా లేక మరణమొందుతారా అని అవకాశమియ్యబడితే, వారు మరణమునే పొందుటకు ఇష్టపడతారు. హింస కొంచెము కొంచెము వచ్చినప్పుడు ఒక్కోసారి అది కేన్సర్ పుండులాగా విశ్వాసాన్ని తినివేస్తుంది.

హింస ఏ రూపంలో ఉన్నా, మీరు దేవునికి నమ్మకస్థులైయుంటే, మీకు హింస తప్పకుండా వస్తుంది. మన వాక్యంలో నేర్చుకొనదగ్గ ఒక పాఠం ఇది.

### అయినా మీరు సంతోషముగా ఉండవచ్చు

హింస మనకు అనివార్యమైనా, ఆ హింసలోకూడ మనం సంతోషంగా ఉండవచ్చు అన్నది మన వాక్యభాగంనుండి మనం నేర్చుకొన దగ్గ రెండవ సందేశం. "సంతోషించి, ఆనందించుడి" అని ప్రభువు మత్తయిలో చెప్తుండగా దాని సమాంతర ప్రసంగమైన లూకాలో "ఆ దినమందు మీరు సంతోషించి గంతులు వేయుడి" (లూకా 6:23ఎ వచనం) అని ఆయన చెప్తున్నాడు. ఆయన మాటలను ఆ దినమున విన్న ఒక వ్యక్తి తరువాత కాలములో యిలా చెప్తున్నాడు. "మీరొకవేళ నీతి నిమిత్తము శ్రమపడినను మీరు ధన్యులే; వారి బెదిరింపునకు భయపడకుడి, కలవరపడకుడి; ... మీ హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి" (1 పేతురు 3:14, 15ఎ; చూడు 4:16). మనము హింసనొందినప్పుడు ఆనందించడం అంత సులభం కాదు. కానీ ఇదే ఆనందమునకు మూలము. మనం సంతోషముగా ఉండాలంటే, శ్రమలు వచ్చినప్పుడు కూడ సంతోషించడం నేర్చుకోవాలి.

అపొస్తలులు కొట్టబడి, బోధింపకూడదని ఆజ్ఞాపించబడిన మీదట (అపొస్తలుల కార్యములు 5:40), వారు "ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు" మహా సభ ఎదుటినుండి వెళ్ళిపోయారు (41 వచనం). అందుకు వారు తమ మానన తాముండకుండా "ప్రతి దినము దేవాలయములోను, ఇంటింటను మానక బోధించుచు, యేసే క్రీస్తుని ప్రకటించుచుండిరి" (42 వచనం). పౌలు, సీలలు కొట్టబడి, చెరలో వేయబడినప్పుడు, వారు దేవుని మీద సణుగుకొనకుండ, దేవున్ని స్తుతించుచూ ప్రార్థనలతోను, పాటలతోనూ జైలును అంతటిని నింపివేశారు (అపొస్తలుల కార్యములు 16:25). ఆది క్రైస్తవులు తాము హతసాక్షులయ్యేటప్పుడు మరణద్వారములో పాటలు పాడుచూ మరణం పొందారు. యేసు నందలి విశ్వాసమును విడిచిపెట్టాలని లేకుంటే మరణించవలసియుంటుందని పాలికార్పునకు అవకాశమియ్యబడినప్పుడు అతడు, "ఎనభై ఆరు సంవత్సరములు నేనాయన్ను సేవించాను. ఒక్కసారి కూడ ఆయన నన్ను తప్పుపట్ట లేదు. అలాంటిది, నన్ను రక్షించిన నా రాజును ఎరుగనని నేను ఎలా దూషించగలను?" అని అన్నాడు.[16]

## ఎందుకు సంతోషించాలి?

హింసలు, శ్రమలు మనకు వచ్చినప్పుడు మనం "ఆనందంగా, సంతోషముగా" ఉండడం ఎలా సాధ్యం అని అర్థంచేసుకోవడం మనలో చాలామందికి తెలియదు. మనం హింసను అనుభవించి నందున లేదా మనం హింసపొందుతున్నాం కాబట్టి సంతోషపడాలి అన్నది ప్రభువు ఉద్దేశం కాదు. దీన్ని గమనించండి. "ఆయన తన ఎదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి *సిలువను సహించాడు*" అని యేసు ప్రభుని గురించే హెబ్రీ గ్రంథకర్త వివరిస్తున్నాడు (హెబ్రీయులకు 12:2; నొక్కి చెప్పింది నాది), అయితే, "నీతి నిమిత్తం" మనం హింస నొందినప్పుడు ఎందుకు ఆనందించాలి కొన్ని సూచనలు ఇక్కడ యిస్తున్నాను.

*హింస మనకు ఏం చేస్తుందో దాని నిమిత్తం,* హింస మనకు అవకాశాలను ఇస్తుంది. కొన్ని రకాల హింసలు మనం ఆత్మీయులుగా ఎదిగేలా చేస్తుంది. యాకోబు యిలా వ్రాస్తున్నాడు,

> నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి (యాకోబు 1:2–4; చూడు రోమీయులకు 5:3, 4).

మనం ఆత్మీయంగా ఎదుగుటకు మాత్రమే హింస సహకరించదు గాని, మనం దేవుని అవసరతను ఎరుగుటకు, ఆశ్రయము, రక్షణకై మనమాయన శరణుజొచ్చునట్లు మనకు సహకరిస్తుంది. ఎందుకంటే, పౌలు తన జీవితాన్ని దేవునికి సమర్పించుకుని "నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను" అని చెప్పగలుగుతున్నాడు (2 కొరింథీయులకు 12:10; చూడు 9 వచనం).

హింస మనకు అందించే మరొక అవకాశమేమంటే, దాని ద్వారా మనం క్రీస్తును పోలిన

ఆత్మను వ్యక్తపరచవచ్చు. యేసు ప్రభువు దూషింపబడినప్పుడు "ఆయన దూషింపబడియు బదులు దూషించలేదు ఆయన శ్రమపెట్టబడియు బెదిరించలేదు" (1 పేతురు 2:23). మనమాయన మాదిరిని అనుసరించాలి. "నిందింపబడియు దీవించుచున్నాము; హింసింప బడియు ఓర్చుకొనుచున్నాము" (1 కొరింథీయులకు 4:12బి).[17]

*హింస ఏమి చూపిస్తుందన్న దాని నిమిత్తం.* మనం యేసును అనుసరిస్తున్నామనుటకు హింసే సూచన.[18] అపొస్తలుల వలె మనమూ ఆనందించడం నేర్చుకోవాలి. ఎందుకంటే మనం "ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడ్డాము" (అపొస్తలుల కార్యములు 5:41). మనం భరించలేనంత అధిక శ్రమలను పొందుటకు దేవుడు మనలను అనుమతించడు (1 కొరింథీయులకు 10:13). శ్రమపొందుట వలన మనలను గురించిన దేవుని ఉన్నత దృష్టి వెల్లడవుతుందని చెపుతారు. మనమా శోధనలో నిలువగలమని, ఆయన సహాయంతో దాన్ని జయించగలమని మన తండ్రికి ఆత్మవిశ్వాసం ఉంది. హింస ద్వారా మనము క్రీస్తు పనిలో తీరికలేకుండా ఉన్నామని తెలుస్తుంది. సాతాను, వాని అనుచరులకు హాని కలుగజేయనివారిని వారు ఏమి భాదించరు.

దేవుని సహాయముతో హింసను మనం సహించుకున్నప్పుడు. మనం పరీక్షను ఎదురుక్కొన్నాము కాబట్టి మనం ఆనందించవచ్చు. "నీతి *నిమిత్తం* హింసింప*బడువారు* ధన్యులు అని ప్రభువు చెప్పారు."[19] అంటే అదివరకే హింసను ఎదుర్కొని అనుభవించి, ఇప్పటికీ అందులో నిలిచియున్నవారు అని అర్థము. ఇట్టి నమ్మకస్థులకు ఆనందించడానికి సరైన కారణం ఉంది.

*ఎందుకంటే మనం ఎటుపోతున్నామో హింస తెలియజేస్తుంది.* హింస ఎదురయినప్పుడు మనం సంతోషించుటకు గల ప్రాథమిక కారణం, మనకు ఇయ్యబడిన వాగ్దానం: "పరలోక రాజ్యం వారిది" (మత్తయి 5:10బి). "రాజ్యము" అనే మాటను నొక్కి చెప్తున్నాను: దేవుని పరిపాలన జరిగే ప్రదేశం ఇది. దేవుడిని మీ హృదయములో ప్రతిష్ఠించుకున్నామనుటకు హింసే ఒక సూచన. మనమాయన రాజ్యములో భాగమని ఎరిగియుండడం ఈ లోకంలో ఈ వాగ్దానపు పాక్షిక నెరవేర్పు.

ఈ ధన్యతలో రాబోయే జీవితము పై దృష్టియుంచబడినది. "సంతోషించి, ఆనందించుడి. *పరలోకమందు మీ ఫలము అధికముగును*" అని 12వ వచనంలో చూస్తున్నాం (నొక్కి చెప్పింది నాది; చూడు లూకా 6:23). ఈ లోకంలో మనకు తగినంత ఫలము ఇయ్యబడింది. మన అవసరతలు తీర్చబడ్డాయి. కానీ పరలోకంలో మన ఫలము అధికముగా ఉంటుంది. ఈ లోకములో మీరు సర్వం కోల్పయినా, పరలోకంలో దేవుడు మీ కొరకు ఫలమును దాచియుంచాడని ఎరిగియుండండి. ఈ లోకంలో ఏమున్నా, లేకున్నా, మన "నిరీక్షణ నిశ్చలమును, స్థిరమునై, మన ఆత్మకు లంగరువలెనున్నది" (హెబ్రీయులకు 6:19; చూడు రోమీయులకు 5:3, 4).

## ముగింపు

మనం ధన్యతల ముగింపుకు వచ్చాము. ఈ గొప్ప వాక్యభాగాన్ని అధ్యయనం చేయడం ద్వారా దేవుని అవసరతను మనం గుర్తించాము. మన దోషములను గురించి దుఃఖించడం, దేవునికి లోబడియుండడం నేర్చుకున్నాము. ఆకలి గొన్న వ్యక్తి ఆహారం కోసం తపించినట్లుగా

దేవున్ని ఆయన మార్గములను అపేక్షించడం నేర్చుకున్నాము. అలాగే క్రీస్తును అనుసరించే వ్యక్తి కనికరము కలిగి, శుద్ధ హృదయం కలిగి, సమాధాన కర్తగా ఉండగలడని నేర్చుకున్నాము. ఇప్పుడు, ఈ లక్షణాలన్నీ కలిగిన వ్యక్తి వీటి గురించేమో తెలియని, అర్థంచేసుకోలేని లోకంనుండి హింసను పొందుతాడని మనం నేర్చుకున్నాము. కానీ, "దీనిలో దేవుడు నీకు సహాయం చేస్తాడు కాబట్టి ఇది ఫర్వాలేదు, దీనిలో మీరు సహించి నిలిచినట్లయితే మీరు ఇక్కడ, తరువాత లోకంలోనూ ఆశీర్వాదించబడతారు" అని ప్రభువు భరోసా యిస్తున్నారు.

> ఆది క్రైస్తవులు ఎనిమిదవ ధన్యతను ఎంతగానో ఇష్టపడ్డారు. హింసలోను శ్రమలోను వారు నవ్వుటకు ఇదే కారణమయింది. వారికి ప్రతి దినమూ ఇదే పనయింది. రాబోయే రాజ్యము వారిదేనని, పరలోకంలో వారి ఫలము అధికమగుతుందని వారికి తెలుసు. దేవుడు వారికి వాగ్దానం చేసిన ధన్యత. ఆత్మీయ బలము చేత వారు బలమునొంది "గొప్ప శ్రమల పోరాటమును వారు సహించారు" [హెబ్రీయులకు 10:32].[20]

ఆనాడు యాకోబు యోహానులను అడిగిన ప్రశ్ననే ఈనాడు ప్రభువు మనలను అడుగుతున్నారు. ప్రభువు త్రాగిన శ్రమల గిన్నెలోనిది మనం త్రాగగలమా? ఆయన పొందిన శ్రమల బాప్తిస్మములో మనం కూడ బాప్తిస్మం పొందగలమా? మీరు నీతి కొరకు నిలబడాలని, నీతి నిమిత్తం జీవించాలనీ యేసు కోసం నిలవాలని నా ప్రార్థన. ఈ శ్రమలన్నిటిని సహించినట్లయితే ఒకానొక దినమున మీరు నిత్యత్వములోనికి ప్రవేశిస్తారు (అపొస్తలుల కార్యములు 14:22).

---

సూచనలు

[1]Hugo McCord, *Happiness Guaranteed* (Mufreesboro, Tenn.: Dehoff Publications, 1956), 54. [2]ఇతరుల గురించి మీరు చెప్పేటప్పుడు తృతీయ పురుష రూపమును ("అతడు," "ఆమె," "వారు") ఉపయోగిస్తారు. [3]మీరు ఇతరులతో మాట్లాడేటప్పుడు ద్వితీయ పురుష రూపమును (నీవు) ఉపయోగిస్తారు. [4]దీనికి సమరూప పదం "హత సాక్షి భయం" ఇతరులు నన్ను హింసిస్తారేమోనన్న భయం ఇది. [5]"తండ్రివలె, కుమారునివలె" అన్న మునుపటి పాఠాన్ని గమనించండి. [6]అసలు పేరు క్రీస్తు. క్రైస్తవులు అని పిలువబడునప్పుడు మనం క్రీస్తు నామమును ఘనపరుస్తూ, మనమాయన వారమని తెలియిజేస్తున్నాం. [7]నీతి నిమిత్తం నిల్చిన వారికి వచ్చే శ్రమలు, నిందలు ప్రాంత ప్రాంతానికి మారుతుంటాయి. మీరున్న ప్రాంతానికి అనుగుణంగా దాన్ని మలచండి. [8]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 468. [9]Johann Jakob Wetstein (1693-1754); quoted in A. Lukyn Williams, "St. Matthew," *The Pulpit Commentary,* vol. 15, ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. Eerdmans Publishing Co., 1950), 150. [10]డొమిషియన్ మరణించిన తరువాత యోహాను తిరిగి ఎఫెసుకు వచ్చాడని అక్కడే అతడు చనిపోయాడని, కొంతమంది చెప్తారు.

[11]విభిన్న రకల ఇతిహాసములున్నాయి. జాన్ ఫాక్స్ యొక్క *Fox's Book of Martyrs,* ed. William Byron Forbush (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1926). [12]2 తిమోతి 4:6లో పౌలు మరణ ప్రస్తాపన ఉంది. [13]Foxe, 6. [14]ఒక మూలం, James M. Tolle, *The Beatitudes* (Fullerton, Calif.: Tolle Publications, 1966), 75. [15]మీరున్న ప్రాంతానికి సరిపడే ఉదాహరణలను చెప్పండి. అమెరికాలో "ఫండమెంటలిస్టులను" మీడియా వారు పరిహాస్యం చేస్తుంటారు. ఈ మధ్యకాలంలో జరిగిన ఒక సంఘటనను వివరిస్తూ క్రీస్తు సంఘాలకు విరుద్ధ సిద్ధాంతిక భేదము కలిగిన మతశాఖగా పిలిచారు. [16]Foxe, 9. [17]1 కొరింథీయులకు 4:12లో పౌలు తన గురించి తెలియజేస్తు తాను క్రీస్తుని అనుసరిస్తున్నాడు కాబట్టి మిగిలినవారు తనను అనుసరించాలని వ్రాస్తున్నారు (1 కొరింథీయులకు 11:1). [18]ముందుగా చెప్పుకున్న ప్రకారం, హింస శిష్యత్వపు ఆనవాలు కాదు, గాని, ప్రతిఫలం, అందుకనే "సూచించగలదు," "తెలియజేయవచ్చు" అన్న పదములను వాడాను. [19]"హింసింపబడువారు" అని KJVలో ఉంది. గ్రీకులో భూతకాలంలో జరిగిన, ప్రస్తుతం జరగుతున్న

కార్యాన్ని తెలిపే పద రూపం ఇయ్యబడింది. [20]McCord, 58.

[21]Ibid., 54.